## అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందంజలో నిలిపిన ఘనత కేసీఆర్‌దే

• మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్

కోదాడ రూరల్, జనవరి 22 : రాష్ట్ర అభివృద్ధిని జాతీయ స్థాయిలో నిలిపిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దే నని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో మాజీ ఎంపీపీ చింతా కవితారెడ్డి ఇంట్లో నిర్వహించిన బీఆర్‌ఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ సత్తా చాటేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ మసక బారిపోయిందని, ఎక్కడ చూసినా హత్యలు, అరాచకాలు, దాడులతో నిత్యం ప్రజలు భయంగా బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ ముత్తవరపు రమేశ్, బీఆర్‌ఎస్ నాయకులు దొంతగాని అప్పారావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేశ్ నాయుడు, గంటా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

### బీమా చెక్కు అందజేత

మోతె : మండలంలోనే నేరేడువాయి గ్రామానికి చెందిన కొచ్చర్ల శ్రీను బీఆర్‌ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వాన్ని కలిగి ఉండి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. సభ్యత్వంలో భాగంగా మంజూరైన రూ.2లక్షల చెక్కును బుధవారం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ శ్రీను భార్య రమణకు అందించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, మండల నాయకులు నూకల శ్రీనివాస్‌రెడ్డి, మిక్కిలినేని సతీశ్, కండక్టర్ వెంకన్న, మైనంపాటి శ్రీనివాస్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు పాష, నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి జాన్‌పహాడ్ దర్గా ఉర్సు


విద్యుద్దీపాల వెలుగులో కాంతులీనుతున్న దర్గా

పాలకవీడు, జనవరి 22 : రాష్ట్రంలోని అతిపెద్ద ఉత్సవాల్లో ఒకటైన, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే జాన్‌పహాడ్ దర్గా ఉర్సు నేటి నుంచి ప్రారంభం కానుంది. ఏడాదికి ఒకసారి జనవరి చివరిలో జరిగే సైదన్న ఉర్సుకు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తారు. సుమారు లక్ష మంది వరకు భక్తులు రానున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఉత్సవాల కోసం ప్రభుత్వం రూ.30లక్షలను కేటాయించింది. ఉర్సు సందర్భంగా దర్గాను విద్యుద్దీపాలతో అలంకరించడంతో పాటు భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. 23న గుసుల్ షరీఫ్ కార్యక్రమంతో ఉర్సు ప్రారంభమవుతుంది. 24న శుక్రవారం గంధం కళశానికి ప్రత్యేక పూజలు చేసి సందల్‌ఖానకు వెళ్లి అక్కడ హైదరాబాద్ వక్ఫ్‌బోర్డు వారు తెచ్చిన గంధాన్ని జాన్‌పహాడ్ పుర వీధుల్లో ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. 25న సాయంత్రం దీపారాధనతో ఉర్సు ఉత్సవాలను ముగిస్తారు.

### భక్తులకు అసౌకర్యం కలుగొద్దు : ఎస్పీ

దర్గా ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. దర్గాలో బుధవారం ప్రార్థనలు చేసిన అనంతరం ఆయన పార్కింగ్, బారికేట్ల ఏర్పాట్లను పరిశీలించారు. పటిష్ట చర్యలు తీసుకోవాలని కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డిని ఆదేశించారు. వారి వెంట హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు, ఎస్ఐ లక్ష్మీనర్సయ్య ఉన్నారు.

## సవాల్‌గా మారునున్న కోదాడ మార్కెట్ కమిటీ సమస్యలు

• నేడు నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం


కోదాడ మార్కెట్ కమిటీ కార్యాలయం

కోదాడ, జనవరి 21 : పట్టణ వ్యవసాయ మార్కెట్‌కి సాలుసరి ఆదాయం రూ.6 కోట్లకు పైగా ఉన్నప్పటికీ కనీస వసతుల్లేవు. రెండేండ్లుగా పాలకవర్గం లేకపోవడంతో పర్యవేక్షణ లోపం తో సమస్యలు తీవ్రస్థాయికి చేరాయి. దీంతో పాటు మార్కెట్ కమిటీ కార్యాలయానికి ఆనుకొని ఉన్న పశువుల సంత మురికి కూపంగా మారింది. నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి ఈ సమస్యల పరిష్కారం పెను సవాలుగా మారునున్నదని స్థానికులు అంటున్నారు.

### పాలకవర్గం సహకారంతో సమస్యలు పరిష్కారం

పాలకవర్గం సహకారంతో మార్కెట్ పరిధిలోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తా. దీంతో పాటు సంతలో తిష్ట వేసిన సమస్యలను కూడా అవగాహన చేసుకొని పరిష్కరిస్తాను. ఇందుకు పాలకవర్గ సభ్యులతో పాటు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలు సహకరించాలని కోరుతున్నా.

– ఏపూరి తిరుపతమ్మ సుధీర్, చైర్‌పర్సన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ

## ముగిసిన పెద్దగట్టు జాతర టెండర్లు

• సూర్యాపేట మున్సిపాలిటీకి రూ.68,83,650 ఆదాయం

సూర్యాపేటటౌన్, జనవరి 22 : పెద్దగట్టు జాతర సందర్భంగా వివిధ వ్యాపారాలు నిర్వహించుకునేందుకు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో టెండర్ల ప్రక్రియను నిర్వహించారు. ఎగ్జిబిషన్, చిరు దుకాణాలకు ఖాళీ స్థలం, మిఠాయి, స్వీట్స్, వరి పేలాలు, బొంగులు, చెరుకుగడలు, జాతర చుట్టూ విద్యుత్ సరఫరాకు మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ సమక్షంలో టెండర్ బాక్సులను తెరిచారు. ఈ ఏడాది రూ.68,83, 650 ఆదాయం టెండర్ల ద్వారా సమకూరింది. 2022–23 జాతరలో రూ.56,43, 754 ఆదాయం సమకూరగా ఈ సారి గతేడాది కంటే రూ.12,39,896 ఆదాయం అదనంగా వచ్చింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సారగండ్ల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఎస్ఎస్ఆర్.ప్రసాద్, ఆర్ఐ గౌసుద్దీన్, ఇండ్ల మనోజ్, టెండరుదారులు పాల్గొన్నారు.

### నేడు లడ్డూ, పులిహోర హక్కులకు వేలం

చివ్వెంల : మున్సిపాలిటీ పరిధిలోని దురాజ్‌పల్లిలో లింగమంతుల స్వామి జాతర ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు జరగనుంది. జాతరలో లడ్డూ, పులిహోరా విక్రయం, కల్యాణ కట్ట హక్కు, పచ్చి కొబ్బరి చిప్పలు సేకరించే, తలనీలాలు తీయుటకు మంగళవారి హక్కులు పొందడానికి నేడు ఆలయ ప్రాంగణంలో గల ఫంక్షన్‌హాల్‌లో సీల్డ్ టెండర్, బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నర్సయ్య యాదవ్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈఓ కుశలయ్య ఒక ప్రకటనలో తెలిపారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**వధువు కావలెను**
ఆర్య వైశ్య అబ్బాయి 36 M.Ed. పార్ట్ టైమ్ లెక్చరర్, వ్యవసాయం, 22 వేలు, ఆస్థి 70 లక్షలు, నల్లగొండ, వీరయ్య 9121325068, కోమట్ల అమ్మాయి కావలెను 1వ, M9HB, మునుగోడు రోడ్డు కు వ్రాయండి.
NLG-340012

**WANTED**
★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All

**డాక్యుమెంట్ పోయినది**
★కొల్లోజు రమేష్ S/o. ఈశ్వరయ్య, R/o. H.No. 5-12-501/1, శ్రీనివాస కాలనీ, బిటిఎస్ నల్లగొండ టౌన్ & డిస్ట్రిక్, నేను నా తండ్రి గారైన కొల్లోజు ఈశ్వరయ్య S/o.భిక్షపతి పేరునగల ప్లాట్ డాక్యుమెంట్ (No. 6671/1999) తీసుకోని బైక్ పై రామగిరి నుండి బస్టాండ్‌కు ప్రయాణిస్తుండగా పోయినది. దొరికిన వారు సంప్ర||, 8555986384
NLG

**PLOT FOR SALE**
★యాదాద్రి టెంపుల్‌కి సమీపంలో మోత్కూర్ రోడ్, చీమల కొండూరులో రూ. 3,999/–లకే గజం భూమి అమ్మబడును. ఈ ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. Ph: 7989747927.
NT-327005

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | చౌటుప్పల్ : 9182777638



సూర్యాపేట 23వ వార్డులో అధికారులను నిలదీస్తున్న ప్రజలు


తుంగతుర్తి : గొట్టిపర్తిలో అధికారులతో ప్రజల వాగ్వాదం


అర్వపల్లి : బొల్లంపల్లిలో అధికారులను ప్రశ్నిస్తుండగా గ్రామస్తుడిని అడ్డుకుంటున్న పోలీసులు


అనంతగిరి : అమీనాబాద్‌లో ఆందోళన చేస్తున్న గ్రామస్తులను అడ్డుకుంటున్న పోలీసులు

# ఆగమాగం.. గందరగోళం!

• రెండోరోజు గ్రామసభల్లోనూ అధికారుల నిలదీత • చాలాచోట్ల లబ్ధిదారుల పేర్లు చదివి ముగించిన అధికారులు
• పోలీసుల బందోబస్తు మధ్య సభలు • అర్వపల్లి మండలంలో పేర్లు చదవొద్దని వారించిన కాంగ్రెస్ నాయకుడు

పాలకవీడు, జనవరి 22 : మండలంలోని శూన్యపహాడ్ గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేసి అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం 600 మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం 45 మందిని మాత్రమే ఎంపిక చేయడ మేంటని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. అవి కూడా అనర్హులకు వచ్చాయని ఆగ్రహించడంతో గ్రామ సభ గరం గరంగా సాగింది. రాని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని, అనర్హుల పేర్లు తొలగిస్తామని చెప్పడంతో గ్రామస్తులు కాస్త శాంతించారు.

### దరఖాస్తులు చేసుకోండి : కలెక్టర్

చివ్వెంల : జాబితాలో పేర్లు రానివారు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రజలకు సూచించారు. మండలంలోని వట్టి ఖమ్మంపహాడ్ లో నిర్వహించిన గ్రామ సభలో ఆయన హాజరై మాట్లాడారు. బండమీది చందుపట్ల, గుంజలూరు, ఉండ్రుగొండ, అక్కలదేవిగూడెం, బద్యాతండా, పాచ్యానాయక్‌తండా, తుల్జారావుపేట, వల్లభాపురం గ్రామాల్లో లిస్టులో పేర్లు రాని వారు అధికారులతో వాగ్వాదానికి దిగారు. కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్, మండల ప్రత్యేకాధికారి జగదీశ్వర్‌రెడ్డి, తాసీల్దార్ కృష్ణయ్య ఉన్నారు.


చివ్వెంల : వట్టి ఖమ్మం పహాడ్ గ్రామ సభలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్


గరిడేపల్లి : కుతుబ్‌షాపురం గ్రామ సభలో మాట్లాడుతున్న తాసీల్దార్ కవిత

### 'అర్హుల పేర్లు చదవొద్దు'

అర్వపల్లి : మండల పరిధిలోని బొల్లంపల్లి, పర్సాయపల్లి, నాణ్యతండా, లోయపల్లి గ్రామాల్లో సభలు నిర్వహించారు. బొల్లంపల్లిలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల్లో భూమి ఉన్న వారి పేర్లే ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై అక్కడి అధికారులు ప్రజలకు వివరిస్తుండగా.. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కల్పించుకుని ఏ గ్రామానికి వెళ్లినా అర్హుల పేర్లు రావడం లేదని, ఇది ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. పేర్లను బయటికి చెప్పొద్దంటూ ప్రజల ముందు అధికారిని నిలువరించారు. దీంతో ప్రజలందరూ ఆశ్చర్యపోయి కాంగ్రెస్ నాయకుడే ఇలా మాట్లాడటమేంటని అసహనం వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తున్న ప్రజలను ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకుంటున్నారు. ఇంత మాత్రాన గ్రామసభలెందుకని స్థానికులు మండిపడుతున్నారు. ఆయా సభల్లో తాసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీఓ గోపి, ఎస్ఐ బాలకృష్ణ, ఆర్ఐ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

• హుజూర్‌నగర్ రూరల్ : మండల పరిధిలోని లింగగిరిలో జరిగిన గ్రామసభలో గ్రామస్తులు లెనిన్, విజయ్, లక్ష్మీనారాయణ రైతులకు పూర్తిగా రుణమాఫీ కాలేదని ,రైతుబంధు రాక ఇబ్బందులు పడుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గ్రామసభల పేరుతో కాలయాపన చేస్తున్నారని మండి పడ్డారు.

• మేళ్లచెర్వు : మండల పరిధిలోని వెల్లటూరు, హేమ్లాతండా, రేవూరు, రామాంజనేయ తండా, యతిరాజపురంతండ గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. వెల్లటూరు, హేమ్లాతండాలో అర్హుల పేర్లు లిస్టులో రాలేదనడంతో.. ఈ లిస్టు ఫైనల్ కాదని.. అధికారులు వారికి సర్దిచెప్పారు. మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, తాసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ ఖాజా అజ్గర్‌అలీ, ఇన్‌చార్జి ఎంపీఓ ఫరీద్, ఏపీఓ శైలజ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

• మఠంపల్లి : మండలంలోని 7 గ్రామపంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించినట్లు తాసీల్దార్ మంగా రాథోడ్ తెలిపారు. ఎంపీడీఓ శ్రీనివాస్, అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీఓ నరేశ్ పాల్గొన్నారు.

• నేరేడుచర్ల : మండలంలోని బోడల్‌దిన్నలో జరిగిన గ్రామసభలో డీఎస్ఓ, మండల ప్రత్యేక అధికారి రాజేశ్వర్‌రావు హాజరయ్యారు. సోమారం, కల్లూరు గ్రామాల్లో, మున్సిపాలిటీ పరిధిలోని 3,4, 10, 11, వార్డుల్లో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, తాసీల్దార్ సైదులు, ఎంపీఓ హరిసింగ్, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కమిషనర్ అశోక్‌రెడ్డి, ఏపీఓ శేఖర్, ఏపీఎం నాగేందర్ ఇతర అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

• గరిడేపల్లి : మండలంలోని అబ్బిరెడ్డిగూడెం, కోదండరాంపురం, కుతుబ్‌షాపురం, రాయినిగూడెం, చిన్నగారకుంట తండా, కాల్వపల్లి, కోనాయిగూడెం, ఎల్‌బీనగర్, వెంకట్రాంపురం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. కుతుబ్‌షాపురం గ్రామసభలో తాసీల్దార్ బండ కవిత పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్.సరోజ, మండల విద్యాధికారి ఛత్రూనాయక్, పీఆర్ ఏఈ కల్యాణ్, ఏఓ ప్రీతంకుమార్ పాల్గొన్నారు.

### పేదలకు భూములివ్వాలి : సీపీఎం

పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ పథకంలో భూమి అందించాలని సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామ సభలో ఆయన మాట్లాడారు.

### గ్రామ సభల్లో రసాభాస

• చింతలపాలెం : మండల కేంద్రంతో పాటు నక్కగూడెం, వజినేపల్లి, పీక్లానాయక్ తండాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా నక్కగూడెం, చింతలపాలెంలో అర్హుల పేర్లు కాకుండా అనర్హుల పేర్లు జాబితాలో వచ్చాయని ఆయా గ్రామస్తులు కొంత సేపు ఆందోళన చేశారు.

• హుజూర్‌నగర్ : మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో నిర్వహించిన గ్రామసభలో ఆర్డీఓ శ్రీనివాసులు హాజరై లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరించారు.

• కోదాడ రూరల్ : మండలంలోని దోరకుంట గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్లు అనర్హులకు ఎలా మంజూరు చేస్తారంటూ జనం అధికారులను నిలదీశారు. అదే సమయంలో అదనపు కలెక్టర్ రాంబాబు సమావేశానికి హాజరై రాని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని వారికి సర్ది చెప్పారు. కాగా గణపవరం, ఎర్రవరం గ్రామాల్లో నాలుగు సంక్షే పథకాలకు సంబంధించిన దరఖాస్తు పేర్లను చదివి అధికారులు చేతులు దులుపుకున్నారు.

### మలిదశ ఉద్యమకారుడికి దక్కని ఇల్లు

దొరకుంట గ్రామానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు బుర్రెల కరుణాకర్ ఇందిరమ్మ ఇంటికి దరఖాస్తు చేసుకోగా అధికారులు చదివిన లిస్టులో ఆయన పేరు లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశాడు.

• మోతె/చిలుకూరు : మండలంలోని విభలాపురం, మామిళ్లగూడెం, ఉర్లుగొండ, అన్నారిగూడెం, తుమ్మగూడెం, నరసింహాపురం, బల్లు తండా, బీక్యాతండా, హుస్సేనబాదలో గ్రామ సభలు నిర్వహించారు. ఆయా సభల్లో తాసీల్దార్ సంఘమిత్ర, ఎంపీడీఓ ఆంజనేయులు హాజరయ్యారు. అదే విధంగా చిలుకూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు.

• అనంతగిరి : మండలంలోని లక్కవరం, వాయిలసింగారం, అమీనాబాద్, వసంతాపురం, కొత్తగోల్‌తండా గ్రామాల్లో సభలు నిర్వహించారు. లక్కవరం గ్రామంలో ప్రజలు నిర్ణీత సమయానికి రాకపోవడంతో అధికారులు వేచి చూశారు. అమీనాబాద్ అర్హుల పేర్లు జాబితాలో రాలేదని ప్రజలు ఆందోళన చేశారు.

• సూర్యాపేట రూరల్ : మండలంలోని రత్నాపురం, రామారం, రాంమ్లాతండా, కేసారం, దాస్‌తండాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ప్రజలు ఆందోళనలు చేశారు.

• పెన్‌పహాడ్/ఆత్మకూర్.ఎస్ : మండలంలోని సింగరెడ్డిపాలెం, ధర్మాపురం, మాచారి, మెగ్యతండా, తంగెళ్లగూడెం, మహ్మదాపురం, మోర్సకుంటతండా, గూడెపుకంట తండాలో సభలు నిర్వహించారు. పలుచోట్ల జనం నోరు మూయించేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రభుత్వం డ్రామా ఆడుతుందంటూ ప్రజలు మండి పడుతున్నారు. మెగ్యాతండాలో ఆర్డీఓ వేణుమాధవ్ పాల్గొన్నారు. ఆత్మకూర్.ఎస్ మండలంలోని మక్తాకొత్తగూడెం, రామన్నగూడెం, అస్లాతండా, శెట్టిగూడెం, పాత సూర్యాపేట, దుబ్బతండా, కొత్తతండా, బోరింగ్ తండా గ్రామాల్లో సభలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తాసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ పాల్గొన్నారు.

• సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని 13 నుంచి 24వ వార్డుల వరకు నిర్వహించిన వార్డు సభల్లో గందరగోళం నెలకొంది. లబ్ధిదారుల జాబితాను చదివి వినిపిస్తున్న అధికారులకు ప్రతి వార్డులో ప్రజల నుంచి ఎదురుదాడి మొదలైంది.

• తిరుమలగిరి/తుంగతుర్తి /నాగారం : మండలంలోని జలాల్‌పురం, బండ్లపల్లి, మామిడాల, మర్రికుంట తండా, మొండిచింతతండా, రాఘవాపురం, కోక్యానాయక్ తండాల్లో సభలు నిర్వహించారు. అదే విధంగా తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి, సంగెం, గుడితండా, సూర్యతండా, బాపన్‌బాయ్ తండాల్లో నిర్వహించిన సభల్లో అధికారులను ప్రజలను నిలదీశారు. నాగారం మండలంలోని ఫణిగిరి, నాగారం, మాచిరెడ్డిపల్లి గ్రామాల్లో సభలు నిర్వహించారు. అర్హుల జాబితాలో తమ పేర్లు లేవని ఫణిగిరి గ్రామంలో పెద్ద ఎత్తున మహిళలు అధికారులను ప్రశ్నించారు.

• నూతనకల్ : మండల పరిధిలోని వెంకేపల్లి, మిర్యాల, బిక్కుమళ్ల, బక్కహేమ్లాతండా గ్రామాల్లో సభలు నిర్వహించారు. తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీఓ శశికళ, ఏఓ మురళీబాబు ఉన్నారు.

## రిపబ్లిక్ డే ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ పరిశీలన

సూర్యాపేటటౌన్, జనవరి 22 : ఈ నెల 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వేడుకల ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పి.రాంబాబు బుధవారం పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీఓ వేణుమాధవ్, సిబ్బంది ఉన్నారు.

## సర్పంచ్ ఎన్నికల ఎత్తుగడలో భాగమే గ్రామసభలు : బీఆర్‌ఎస్

నూతనకల్, జనవరి 22 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ఎత్తుగడలో భాగమే ఈ గ్రామ సభల నిర్వహణ అని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు ఇచ్చి తీరుతామని చెప్పి ఏడాది గడిచినా అమలు చేయలేదని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో వచ్చిన తీవ్ర వ్యతిరేకతను దారి మళ్లించడానికే ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ గ్రామ సభలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి కార్యక్రమాలతో కాలయాపన చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని పక్కన పెట్టి మోసం చేస్తున్నారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. సమావేశంలో నాయకులు గణేశ్, రాజు, సందీప్, చిరంజీవి, వెంకన్న, వీరమల్లు, రాకేశ్, అయిలయ్య ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్రగాయాలు

కోదాడ రూరల్, జనవరి 22 : పట్టణ పరిధిలోని కోదాడ, మేళ్లచెర్వు ప్రధాన రహదారిపై ఆర్‌కే మేజర్ కాల్వ సమీపంలో బుధవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన చల్లా వీరబాబు, మీగడ ఏడుకొండలు, సైదులు, వీరబాబు అనే నలుగురు కలిసి ఓ ఫంక్షన్‌లో గొర్రె పొట్టేళ్లు కోయడం కోసం ఆటోలో బయల్దేరారు. కోదాడ పట్టణ సమీపంలోని ఆర్‌కే మేజర్ కాల్వ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనం వీరి ఆటోను ఢీ కొట్టడంతో చల్ల వీరబాబుకు రెండు కాళ్లు విరిగాయి. టాటాఏస్ డ్రైవర్‌కు కూడా తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను దవాఖానకు తరలించారు.

## లిఫ్టుల నిర్మాణంపై మంత్రి ఉత్తమ్ సమీక్ష


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

పాలకవీడు, జనవరి 22 : మండలంలోని గుండెబోయిన గూడెం గ్రామ శివారులో నిర్మిస్తున్న జాన్‌పహాడ్ లిఫ్ట్, బెట్టెతండా గ్రామంలో నూతనంగా చేపట్టనున్న లిఫ్ట్ పనులపై హైదరాబాద్‌లో బుధవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాన్‌పహాడ్ లిఫ్ట్‌ను ఆర్–11 వరకు విస్తరించాలని ఇందుకు రూ.100 కోట్లు రూపాయలు నిధులు కేటాయించినట్లు తెలిపారు. బెట్టెతండా లిఫ్ట్‌కు, చెక్‌డ్యామ్‌కు రూ.7.5 కోట్లు మంజూరు చేయించనున్నట్లు పేర్కొన్నారు.

## అవగాహనతోనే క్షయ దూరం : డాక్టర్ సందీప్


టెస్టులు, రిపోర్టులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం


పెన్‌పహాడ్, జనవరి 22 : క్షయ వ్యాధిపై సంపూర్ణ అవగాహన ఉంటే రక్షణ పొందవచ్చని కేంద్ర బృందం సెంట్రల్ టీబీ డివిజన్ కన్సల్టెంట్ డాక్టర్ సందీప్, టీబీ ప్రొగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విష్ణు అన్నారు. మండలంలోని గాజుల మల్కాపురం గ్రామంలో 100 రోజుల క్షయ వ్యాధి నివారణ క్యాంపును బుధవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలంతో కలసి వారు పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ చంద్రశేఖర్, డాక్టర్లు నాజియా, పాపిరెడ్డి ఉన్నారు.

## క్రమం తప్పకుండా టీకాలు వేయాలి : డీఎంహెచ్ఓ


టీకాల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

నాగారం, జనవరి 22 : మండల పరిధిలోని చంద్రారెడ్డినగర్‌లో నిర్వహించిన జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు, చిన్న పిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయాలని సిబ్బందిని సూచించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చూనాయక్, పీహెచ్ఎన్ గొట్టె అరుణకుమార్, సూపర్‌వైజర్ రామచంద్ర, పార్వతి, సుమ పాల్గొన్నారు.

## గొలుసుకట్టు వ్యాపారాలను నమ్మి మోసపోవద్దు : సీఐ రఘువీర్‌రెడ్డి



నాగారం/తిరుమలగిరి, జనవరి 22 : ప్రజలు గొలుసు కట్టు వ్యాపారాలు, మల్టీ లెవల్ మార్కెటింగ్ కంపెనీల్లో చేరి ఆర్థికంగా మోసపోవద్దని సీఐ రఘువీర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఒక్కరుగా చేరి మరో 10 మందిని చేర్పించాలనే సిస్టమ్ చట్ట విరుద్ధమన్నారు. ఈ పథకాల్లో మొదట చేరిన వారు లాభపడినట్లు అనిపించినా తరువాత చేరిన వారితో పాటు అందరూ మోసపోతారన్నారు. ఇలాంటి వాటిని ప్రోత్సహించినా, నడిపించినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## నేరేడుచర్లలో ఆర్టీఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి : క్రాంతి


నేరేడుచర్ల, జనవరి 22 : పట్టణంలో ఆర్టీఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి వాహన దారుల ఇక్కట్లను తొలగించాలని పెంచికల్‌దిన్న మాజీ సర్పంచ్ సుంకర క్రాంతికుమార్ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉన్న ఆర్టీఓ కార్యాలయానికి డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ కోసం వెళ్లాలంటే గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## సాగునీరు అందించాలని రైతుల నిరసన


రామోజీ తండా వద్ద సాగునీటి కోసం ఆందోళన చేస్తున్న రైతులు

ఆత్మకూర్.ఎస్, జనవరి 22 : మండలంలోని రామోజీతండా వద్ద బుధవారం రైతులు మరోసారి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ చెరువులు, బావులు అలాగే ఎస్సారెస్పీ కాల్వ నుంచి వచ్చే నీళ్లతో వ్యవసాయం చేస్తున్నామన్నారు. ఎస్సారెస్పీ నీళ్లు కొన్ని కాల్వలకు మాత్రమే వస్తున్నాయని, మిగతా వాటికి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు ఆందోళన, ధర్నాలు చేసినా న్యాయం జరుగడం లేదని మండి పడ్డారు. అధికారులు ఎస్సారెస్పీ నీళ్లను చివరి భూములకు అందేలా చూడాలని, ఇదే విషయమై ప్రభుత్వానికి విన్నవించి సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరారు. సమస్య తీర్చకపోతే జిల్లా వ్యాప్తంగా ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

## ఆర్థిక సాయం


ఉమకు ఆర్థికసాయం అందిస్తున్న అసోసియేషన్ నాయకులు

సూర్యాపేటటౌన్, జనవరి 22 : జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై బట్టల షాపు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మెడపై గాయమై కోమాలోకి వెళ్లి తేరుకొని ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సంగిశెట్టి ఉమకు పట్టణ ది క్లాత్ మార్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.37,500 ఆర్థిక సాయాన్ని జిల్లా అధ్యక్షుడు గండూరి శంకర్, పట్టణాధ్యక్షుడు గండూరి కృపాకర్ బుధవారం బాధితురాలికి అందించారు. కార్యక్రమంలో శింగిరికొండ ప్రదీప్, అనంతుల రాజేశ్వర్, మొరిశెట్టి కోటేశ్వర్‌రావు తదితరులున్నారు.

## రాష్ట్రస్థాయి ఒలంపియాడ్‌కు బేతవోలు విద్యార్థి


విద్యార్థినిని అభినందిస్తున్న ఎంఈఓ గురువయ్య

చిలుకూరు, జనవరి 22 : మండల పరిధిలోని బేతవోలు జడ్పీహెచ్ఎస్‌కు చెందిన నవదీప్ రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్‌కు ఎంపికైనట్లు ఎంఈఓ గురువయ్య, ఇన్‌చార్జి హెచ్ ఎం కవిత తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని పాఠశాలలో వారు అభినందించారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటు పడాలి : ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి

మోతె, జనవరి 22 : డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత పాటు పడాలని ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో డీవైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన గంజాయి, డ్రగ్స్ నిర్మూలిద్దాం పోస్టర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.

## ఫీజు బకాయిలు చెల్లించాలని ర్యాలీ

తిరుమలగిరి, జనవరి 22 : పెండింగ్ ఫీజు బకాయిలు, రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని కోరుతూ స్థానిక ప్రగతి డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు బుధవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్‌పాల్ నాగయ్య పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కాల్వ మరమ్మతులకు ఆర్థికసాయం

మద్దిరాల, జనవరి 22 : మండలంలోని జి.కొత్తపలి గ్రామంలో గల ఎస్సారెస్పీ కాల్వ మరమ్మతుల కోసం ఎన్‌ఆర్ఐ గంగవెల్లి వెంకటేశ్వర్‌రావు రూ.85వేలు ఆర్థికసాయం చేశారు. తన స్వగ్రామానికి సాగునీటి కష్టాలు ఉండొద్దని గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ (జీటీఏ) సంస్థ సహకారంతో గ్రామ రైతులకు పెద్దల ద్వారా అందించారు.

## పరీక్షలంటే భయపడొద్దు : ఉపేందర్

నేరేడుచర్ల, జనవరి 22 : పరీక్షలంటే విద్యాభ్యాసంలో ఒక భాగమని, భయాందోళనలకు గురి కావొద్దని, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు ఉపేందర్ అన్నారు. స్థానిక జడ్పీహెచ్ఎస్‌లో బుధవారం ఆయన పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు గోల్ సెట్టింగ్, జ్ఞాపక శక్తికి మెరుగుకై మెళకువలు నేర్పారు.